GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
T MEDIA
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : శుక్రవారం- జూన్ 12-2026 పేజీలు : 3

## విశాఖ స్టీల్ ప్లాంట్ మరో ప్రమాదం

### - ల్యాడిల్‌కు రంధ్రం పడి నేలపాలైన స్టీల్ మెటల్



**టీ మీడియా ,జూన్ 11 , విశాఖ :** విశాఖ స్టీల్ ప్లాంట్‌లో వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. బుధవారం నాడు ఎస్ఎంఎస్-2లో ల్యాడిల్ నుంచి ఉక్కుద్రవం నేలపాలైంది. ఇవాళ ఎస్ఎంఎస్-1 టీపీబేలో ల్యాడిల్‌కు రంధ్రం పడి స్టీల్ మెటల్ నేలపాలైంది. ఉదయం ఏ షిఫ్ట్‌లో 6:30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. బుధవారం, ఈరోజు ప్రమాదాల్లో ప్రాణనష్టం లేకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. కేంద్రం నియమించిన త్రీమెన్ కమిటీ విచారణ జరుగుతుండగానే ఈ ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం. సోమవారం ఇదే ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో 9 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.



## టీఎంసీలో రాజీనామాలు

### - రాజ్యసభ సభ్యత్వానికి ప్రకాశ్ గుడ్‌బై

**టీ మీడియా ,జూన్ 11 , ఢిల్లీ బ్యూరో :** తృణమూల్ కాంగ్రెస్‌కు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన మరో సభ్యుడు ప్రకాశ్ చిక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్‌కు లేఖ సమర్పించారు. ఈ వారంలో మట్నొత్తం ముగ్గురు ఎంపీలు తృణమూల్‌ను వీడారు. ఈ నెల 8న సుఖేందు శేఖర్ రాయ్, 10న సుష్మితా దేవ్ రాజ్యసభ సభ్యత్వం సహా పార్టీకి రాజీనామా చేశారు.సుష్మితా దేవ్ రాజీనామా చేసిన తర్వాత అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో భేటీ అయ్యారు. ఆమె బీజేపీలో చేరే అవకాశం ఉంది. ఇప్పటికే 20 మంది టీఎంసీ లోక్‌సభ ఎంపీలు తమను ప్రత్యేక గ్రూపుగా గుర్తించాలంటూ స్పీకర్‌కు లేఖ రాశారు. వీరిలో భారత మాజీ క్రికెటర్ యూసుఫ్ పఠాన్, నటి సయోనీ ఘోశ్, నటుడు శత్రుఘ్న సిన్హా కూడా ఉన్నట్లు తెలుస్తోంది.సొంతపార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేల తిరుగుబాటు నేపథ్యంలో మనుగడ కోసం తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్‌లో విలీనం కానుందనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలోనే లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీతో టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ సమావేశం కావటం ప్రాధాన్యం సంతరించుకుంది. గంటన్నరపాటు ఇరువురు మంతనాలు జరిపారు. కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియాగాంధీతో టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ భేటీ సమావేశమైన మరుసటిరోజే రాహుల్, అభిషేక్ భేటీ కావటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## కుమార్తెను చంపేసి గుండెపోటుగా చిత్రీకరణ

### - "శక్తి యాప్"తో పరువు హత్య వెలుగులోకి



**టీ మీడియా ,జూన్ 11 , శ్రీకాకుళం :** 'గుండెపోటుతో తమ కుమార్తె మరణించిందని నమ్మబలికారు. చిన్న వయసులో హార్ట్ ఎటాక్ ఏంటని అడిగిన వారికి ఆత్మహత్యని చెప్పారు. ఎలాంటి అనుమానం రాకుండా అర్ధరాత్రి అంత్యక్రియలు నిర్వహించారు. కథ ముగిసిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు'.
కానీ కుటుంబం నుంచి అపాయం ఉంటుందని ముందే అనుమానించిన బాధిత యువతి రికార్డు చేసుకున్న ఓ సెల్ఫీ వీడియోను ఆమె స్నేహితుడు "శక్తి యాప్" ద్వారా రాష్ట్ర పోలీసులకు పంపించడంతో "పరువు హత్య" గుట్టురట్టైంది. సొంత తల్లి, భర్త, తాతే ఆమెను చంపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.ఇందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ డి.లక్ష్మణరావు బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా బ్రహ్మణతర్లాకు చెందిన దుంపల హరిణిని టెక్కలి మండలం సొర్లిగాం గ్రామానికి చెందిన ఆమె మేనమామ దంతేశ్వరరావుతో 2010లో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. పెళ్లయ్యాక హరిణి డిగ్రీ పూర్తి చేసింది. గ్రూప్-1 సాధించాలనే లక్ష్యంతో ఆమె హైదరాబాద్‌లో శిక్షణ తీసుకుంటుంది.ఈ క్రమంలో హరిణికి హైదరాబాద్‌కు చెందిన నాగేంద్రతో పరిచయం ఏర్పడింది. దీంతో హరిణి భర్తకు విడాకులిచ్చి నాగేంద్రను పెళ్లి చేసుకోవాలని ఆమె నిర్ణయించుకుంది. కానీ హరిణి కుటుంబసభ్యులు ఇందుకు సమ్మతించలేదు. అయితే సొంతూరికి వెళ్లి విడాకుల వ్యవహారం తేల్చేసుకుని వద్దామని ఆమెను వారి తల్లిదండ్రులు ఒప్పించారు. మే 30న హైదరాబాద్ నుంచి బయల్దేరి మే 31న శ్రీకాకుళం జిల్లా సొర్లిగాంకు హరిణిని తీసుకెళ్లారు.కుటుంబీకులే అపాయం తలపెట్టే ప్రమాదము ఉందని అనుమానించిన హరిణి స్వగ్రామానికి వెళ్లే దారిలో ఓ సెల్ఫీ వీడియో రికార్డు చేసింది. తన కుటుంబసభ్యులతో చాలా గొడవలు జరుగుతున్నాయని జూన్ 5లోగా తాను హైదరాబాద్‌కు తిరిగి రాకపోయినా, ఫోన్ స్విచాఫ్ వచ్చినా, తనకు ఏదో ఆపద తలపెట్టి ఉంటారని భావించి పోలీసులు చర్యలు తీసుకోవాలనేది ఆ వీడియో సారాంశం. దాన్ని రికార్డు చేసిన రోజే నాగేంద్రకు పంపించింది.వీడియోలో చెప్పిన తేదీలోగా ఆమె హైదరాబాద్‌కు చేరుకోకపోవడంతో హరిణి స్నేహితుడు నాగేంద్ర ఏపీ పోలీసు శాఖ మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా తీసుకు వచ్చిన 'శక్తి యాప్' ద్వారా ఈనెల 6న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ సెల్ఫీ వీడియోను పంపించారు. మంగళగిరిలోని శక్తి యాప్ కంట్రోల్ రూమ్ వెంటనే

3లో

# ప్రధానితో సీఎం ప్రత్యేక భేటీ

## -మెట్రో ఫేజ్?-2కు అనుమతి, వరంగల్ ఎయిర్ పోర్టు ప్రస్తావన

### - రాష్టానికి సంబంధించిన పలు అంశాలను చర్చ

**టీ మీడియా, జూన్11,ఢిల్లీ బ్యూరో :** ప్రధాని మోదీతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీలో సమావేశం అయ్యారు. నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశం తర్వాత పీఎం, సీఎం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ప్రధానితో చర్చించారు. పెండింగ్‌లోని అంశాలను ఆమోదించాలని ప్రధానిని కోరారు. మెట్రో ఫేజ్?-2 విస్తరణకు అనుమతి ఇవ్వాలని కోరారు. వరంగల్? ఎయిర్?పోర్టు పనుల గురించి ప్రస్తావించారు.మోదీతో భేటీ అనంతరం కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్?తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. మెట్రోరైలు విస్తరణకు అనుమతులపై కేంద్రమంత్రితో చర్చించారు. మూసీ ప్రక్షాళన, పట్టణాభివృద్ధి సంబంధిత ప్రాజెక్టులపై ఖట్టర్?తో రేవంత్? చర్చించారు.దిల్లీ రాష్ట్రపతి భవన్‌లో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి నమూనాను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. దేశాభివృద్ధి అంటే.. ప్రజల అభివృద్ధేనని గుర్తుచేసిన సీఎం ప్రజలను ఆర్థిక శక్తులుగా, దేశనిర్మాతలుగా తీర్చిదిద్దడంలో విద్య, ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.

**విద్యే ప్రభావితం చేస్తోంది**

తెలంగాణ ప్రభుత్వం 2024లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వేలో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడున్నర కోట్ల మంది, 242 కులాలకు చెందిన ప్రజల వివరాలను సేకరించినట్లు చెప్పారు. ఆ సర్వేలో నగదు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోన్న ముఖ్యమైన అంశంగా తేలిందని చెప్పారు. ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య అందించడం ద్వారానే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించవచ్చని స్పష్టం చేశారు.ప్రస్తుతం నాణ్యమైన విద్య అందించడం సవాలుగా మారిందని సీఎం వ్యాఖ్యానించారు.



అందుకే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ, విద్యా విప్లవానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ తరగతులు, ఉచిత అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ తోపాటు పాఠశాల బస్సులు, క్రీడా సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

**సంతోషంగా చూపిస్తాం**

నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకే క్యాంపస్‌లో చదివే అవకాశం కల్పిస్తున్నట్లు రేవంత్?రెడ్డి చెప్పారు. యంగ్ ఇండియా స్కూల్స్ కులాల మధ్య గోడలు కూల్చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఏ రాష్ట్రానికి చెందిన ముఖ్యమంత్రి అయినా, అధికారులైనా యంగ్ ఇండియా స్కూల్స్ చూడాలంటే సంతోషంగా చూపిస్తామన్నారు.

**టాటా గ్రూప్‌తో భాగస్వామ్యం**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్? రంగంలో యువతకు కొత్త నైపుణ్యాలు అవసరమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తయారీ, సేవారంగాల్లో భారీ ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్వే, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. యువతకు ప్రపంచస్థాయి శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ఐటీఐలను ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాలుగా మార్చేందుకు టాటా గ్రూప్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నామని సీఎం తెలిపారు. ఈ ప్రాజెక్టులో టాటా సంస్థ రూ.2,100 కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు.

**హైదరాబాద్‌కు ఐఐఎం కూడా**

తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చెప్పారు. ఉన్నత విద్య, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌ల అభివృద్ధికి తెలంగాణ కేంద్రంగా మారుతోందన్నారు. ఇప్పటికే ఐఐటీ, ట్రిపుల్ ఐటీ, నల్సార్, ఐఎస్‌బీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు ఉన్నాయని, హైదరాబాద్‌కు ఐఐఎం కూడా రావాల్సిన అవసరం ఉందని



చెప్పారు.అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలను తెలంగాణకు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. యూనివర్సిటీ ఆఫ్ లండన్ హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పారు. దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఇంజిన్లుగా ఉన్న దిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధి కోసం ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సీఎం ప్రతిపాదించారు. ఈ నగరాల అభివృద్ధి కోసం రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని మౌలిక వసతుల కోసం కేటాయించాలని కోరారు.తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతూ సీఎం పలు ప్రతిపాదనలు చేశారు. రీజినల్ రింగ్ రోడ్, హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు.

## సుప్రీంకోర్టుకు మీనాక్షి నటరాజన్

### - పిటిషన్‌పై శుక్రవారం విచారణ

**టీ మీడియా ,జూన్ 11 , ఢిల్లీ బ్యూరో :** మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు సంబంధించిన నామినేషన్ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. ఆమె నామినేషన్ పత్రాలను తిరస్కరించిన నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను దాఖలు చేసింది. దీనిని శుక్రవారం విచారించనున్నట్లు అత్యున్నత న్యాయస్థానం తెలిపింది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ అతుల్ ఎస్ చందుర్కర్‌తో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని పరిశీలించింది. అయితే ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో ఇలాంటి పిటిషన్ విచారణకు అనుకూలమా అనే అంశంపై ధర్మాసనం ప్రశ్నలు లేవనెత్తింది.సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌లో రిటర్నింగ్ అధికారి నిర్ణయం చట్టవిరుద్ధం, ఏకపక్షం, పక్షపాత ధోరణితో కూడుకున్నదిగా మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. నామినేషన్ పత్రాలను తిరస్కరించిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని, తన అభ్యర్థిత్వాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నందున ఈ అంశాన్ని అత్యవసరంగా విచారించాలని పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

**సింఘ్వీ వాదనలు**

మీనాక్షి నటరాజన్ తరఫున సీనియర్ న్యాయవాది



అభిషేక్‌మను సంఘ్వీ వాదనలు వినిపించారు. రిటర్నింగ్ అధికారి తప్పుగా నామినేషన్‌ను తిరస్కరించారని ఆయన పేర్కొన్నారు. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం అభ్యర్థి కనీసం రెండేళ్ల శిక్ష విధించే అవకాశం ఉన్న క్రిమినల్ కేసులను మాత్రమే అఫిడవిట్‌లో పేర్కొనాల్సి ఉంటుందని ఆయన వాదించారు. ప్రస్తుత కేసులో కేవలం సమన్లు మాత్రమే జారీ అయ్యాయని, పూర్తి స్థాయి నేర విచారణ దశకు చేరుకోలేదని తెలిపారు. అందువల్ల నామినేషన్ తిరస్కరణకు ఆధారం లేదని సింఘ్వీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

**ఎన్నికల సంఘం అభ్యంతరం**

రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అరవింద్ శర్మ జారీ చేసిన ఉత్తర్వులో మీనాక్షి నటరాజన్ సమర్పించిన అఫిడవిట్ అసంపూర్ణంగా ఉందని పేర్కొన్నారు. నామినేషన్‌తో పాటు సమర్పించిన ఫారం-26లో ఒక కోర్టు ఫిర్యాదుకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదని పరిశీలనలో తేలినట్లు తెలిపారు. అందువల్ల నిబంధనల ప్రకారం ఆమె నామినేషన్‌ను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సంఘం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది డీఎస్ నాయుడు కూడా పిటిషన్ ప్రస్తావనను వ్యతిరేకించారు. పిటిషన్ ప్రతిని ఎన్నికల సంఘానికి అందించలేదని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. పూర్తి ప్రక్రియ పాటించకుండా అత్యవసర విచారణ కోరడం సరికాదని అభిప్రాయపడ్డారు.

**సుప్రీంకోర్టు ప్రశ్నలు**

విచారణ సందర్భంగా జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్ ఆవశ్యకత ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో సాధారణంగా ఎన్నికల ఫలితాల అనంతరం పిటిషన్ దాఖలు చేయడమే సరైన మార్గమని ఆయన అభిప్రాయపడ్డారు. దీంతో పిటిషన్ ప్రాథమిక అర్హత అంశమే ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. అయితే పిటిషన్‌లో ఉన్న సాంకేతిక లోపాలను సరిదిద్దిన తర్వాత శుక్రవారం విచారణకు జాబితాలో చేర్చాలని ధర్మాసనం ఆదేశించింది.

2లో



## మరో నౌకపై దాడి

### - భారతీయ నావికుల భద్రతపై ఆందోళన

**టీ మీడియా ,జూన్ 11 , ఢిల్లీ బ్యూరో :** ఒమాన్ తీర ప్రాంతంలో భారతీయ నావికులు ప్రయాణిస్తున్న మరో వాణిజ్య నౌకపై దాడి జరిగినట్లు సమాచారం. ఇటీవల హోర్ముజ్ జలసంధి సమీపంలో వరుసగా జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఎంటీ జల్వీర్‌గా గుర్తించిన ఈ నౌక ఒమాన్‌లోని షినాస్ నౌకాశ్రయం సమీపంలో దాడికి గురైనట్లు తెలుస్తోంది.అయితే ఈ ఘటనలో ఎంతమంది గాయపడ్డారు, ప్రాణనష్టం ఏమైనా జరిగిందా, నౌకకు ఎంత మేర నష్టం వాటిల్లిందనే విషయాలపై అధికారులు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.గత మూడు రోజుల వ్యవధిలో ఒమాన్ తీర ప్రాంతంలో భారతీయులు ఉన్న నౌకలపై జరిగిన మూడో దాడి ఇదే కావడం గమనార్హం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా పరిస్థితులపై ఆందోళనలు మరింత పెరిగాయి.ఈ ఘటనపై ఒమాన్‌లోని భారత రాయబార

3లో

## ఒక్క వర్షానికే బయటపడిన అధికారుల సమన్వయ లోపం!

### - రానున్న రోజుల్లో నగర పరిస్థితేంటి?

**టీ మీడియా ,జూన్ 11 ,హైదరాబాద్ బ్యూరో :** వర్షాలొస్తున్నాయంటూ అన్ని విభాగాలతో సమన్వయ సమావేశాలు నిర్వహించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్, తన సంస్థ ఆధ్వర్యంలో జరగాల్సిన సన్నద్ధతపై దృష్టి సారించలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వర్షాకాలం సీజన్? మొదలయ్యాక అత్యవసర బృందాలు, ఇతర యంత్రాంగం ఏర్పాటుకు టెండర్లు ఆహ్వానించారు. హైడ్రా హడావుడి చూసి అన్ని పనులను హైడ్రా చూసుకుంటుందనే భావనతో వర్షాలపై 3 కార్పొరేషన్లు చేతులెత్తేశాయి.గతంలో నగరంలో జీహెచ్ఎంసీ (గ్రేటర్ హైదరాబాద్? మున్సిపల్ కార్పొరేషన్) ఒక్కటే ఉండేది. తర్వాత హైడ్రా వచ్చింది. తాజాగా మరో రెండు కొత్త కార్పొరేషన్లు ఏర్పాటయ్యాయి. కానీ ప్రజలు పడుతున్న ఇబ్బందిలో మాత్రం ఎలాంటి మార్పులేదని మంగళవారం కురిసిన వర్షంతో స్పష్టమయింది. ముంపులో చిక్కుకొని సుమారు 3 లక్షల మంది వాహనదారులు అర్ధరాత్రి వరకు రోడ్లపై పడిగాపులు కాసి, నానా అవస్థలూ పడితే అధికారులు కనిపించకపోవడం విమర్శలకు తావిస్తోంది.మే నెల మొదలైనప్పట్నుంచే హైడ్రా ఆధ్వర్యంలో వర్షాకాల సన్నద్ధతపై సమావేశాలు మొదలయ్యాయి. వివిధ శాఖల అధికారులతో కమిషనర్ రంగనాథ్ తీసుకోవాల్సిన చర్యలు, శాఖల బాధ్యతలపై పలు కీలక సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి ఆశించినట్లుగా లేకపోవడం గమనార్హం.



**నాలాలు, పూడికతీతలో సన్నద్ధత లేక**

రహదారులపై వరద నీరు నిలవకుండా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టిన వరద నాలాల నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం, డ్రైనేజీల పూడికతీత సరిగా జరగకపోవడం, సమస్యను సరిదిద్దే అత్యవసర బృందాలను

3లో

## తిరుమలలో నిత్యం మహాయజ్ఞంలా అన్నప్రసాదం

### - రోజుకు 3 లక్షల మందికిపైగా సర్వింగ్స్

**టీ మీడియా ,జూన్ 11 , తిరుమల :** తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఉచిత అన్నదాన కార్యక్రమం నిత్యం మహాయజ్ఞంలా వర్ధిల్లుతోంది. దేశ విదేశాల నుంచి తిరుమలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని ఉచితంగా అందిస్తూ టీటీడీ సేవాభావానికి ప్రతీకగా నిలుస్తోంది. 1985 ఏప్రిల్ 6వ తేదీన ప్రారంభమైన నిత్య అన్నదాన పథకం ప్రస్తుతం శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ ఆధ్వర్యంలో విస్తృతంగా అమలు అవుతోంది. సాధారణ రోజుల్లో సుమారు 1.80 లక్షల నుంచి 1.90 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తుండగా, వారాంతాల్లో ఈ సంఖ్య 3 లక్షల కంటే ఎక్కువగా ఉంటోంది.

**రోజుకు 3 లక్షల సర్వింగ్స్**

గత మూడు నెలల సగటు లెక్కల ప్రకారం రోజుకు సుమారు 70 వేల మందికి పాలు, టీ, కాఫీ వంటి ద్రవాలు అందిస్తున్నారు. అలాగే 60,200 మందికి టిఫిన్, 99,500 మందికి మధ్యాహ్న భోజనం, 56,700 మందికి రాత్రి భోజనం పెడుతున్నారు. ఈ విధంగా రోజుకు దాదాపు 3 లక్షల సర్వింగ్స్ భక్తులకు ఉచితంగా అందుతున్నాయి. శ్రీ వెంకటేశ్వరుడి సన్నిధిలో ప్రధాన అన్నప్రసాద భవనం అయిన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో రోజుకు 82 వేల మందికి పైగా భోజనాలు చేస్తుండగా, శ్రీ అక్షయ కిచెన్, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ కాంపార్టుమెంట్లు, నారాయణగిరి షెడ్లు, క్యూ లైన్ల వెలుపల ఏర్పాటు చేసిన కేంద్రాలు, పీఏసీ అన్నప్రసాద భవనాలు తదితర ప్రాంతాల్లో లక్షలాది మంది భక్తులకు ఆహారం, పానీయాలను విజయవంతంగా అందిస్తున్నారు.



**భక్తులకు నాణ్యమైన ఆహారం**

భక్తులకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు రోజుకు సుమారు 15,788 కిలోల బియ్యాన్ని టీటీడీ వినియోగిస్తుంది. అదేవిధంగా 2,861 కిలోల కందిపప్పు, 1,276 కిలోల బెల్లం, 2,832 కిలోల సుజీ రవ్వ, 3,110 కిలోల సన్‌ఫ్లవర్ ఆయిల్, 2,825 కిలోల గోధుమ రవ్వ, 1,729 కిలోల మినప్పప్పు, 1,436 కిలోల ఉప్పు, 497 కిలోల చింతపండు వినియోగిస్తున్నారు.

3లో

## మహిళ ఇన్స్ట్రక్టర్ల ద్వారా విద్యా బోధన

**టీ మీడియా ,జూన్ 11, కూసుమంచి:**ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున ఇన్స్ట్రక్టర్ల ( విద్య బోధకులు )ద్వారా విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందుకుగాను పిల్లలకు విద్యను మహిళ ఇన్స్ట్రక్టర్లు మాత్రమే బోధించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూసుమంచి మండలంశ్రీ లో పాలేరు, నాయకన్ గూడెం, జీల చెరువు, కూసుమంచి ( ఎస్సీ కాలనీ ),చేగొమ్మ, కూసుమంచి ( ఎంపీపీ ఎస్ ),చౌటపల్లి ( యుపిఎస్ ), పాఠశాలలో ఖాళీగా ఉన్న ఇన్స్ట్రక్టర్స్ పోస్టుల భర్తీకి ఆ శాఖ అధికారులునియామకాలు చేపట్టారు. దాంతో పాటు ఆ పాఠశాలలో ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఉన్నందున ఆయా నియామకం చేస్తూ పోస్టులు భర్తీ చేయనున్నారు. మండలం మొత్తంగా 7 ఇన్స్ట్రక్టర్స్, 7 ఆయా పోస్టులకు గాను 235 మంది అభ్యర్థులు దరఖాస్తులు అందజేసినట్లు తెలిసింది. అయితే ఈ నియమకాలు మరో నాలుగు ఐదు రోజుల్లో పూర్తికానున్నట్లు సమాచారం.

# సోనోవిజన్‌లో భారీ చోరీ

**- రూ.కోటికి పైగా విలువైన సెల్‌ఫోన్ల అపహరణ**




**టీ మీడియా, జూన్11, ఖమ్మం** :లో భారీ చోరీ చోటు చేసుకుంది. నగరంలోని వైరా రోడ్డులో సోనోవిజన్ ఎలక్ట్రానిక్స్? వస్తువుల దుకాణంలో దొంగలు పడ్డారు. షట్టర్లకు వేసిన తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు, సుమారు రూ.కోటికి పైగా విలువైన 100కు పైగా సెల్?ఫోన్?లు అపహరించుకుపోయారు. పోలీసులు తెలిపిన సమాచారం ప్రకారం, బుధవారం అర్ధరాత్రి 3:30 సమయంలో కారులో వచ్చిన దొంగలు? తాళాలు పగులగొట్టి షట్టర్లు తెరవడంతో విజయవాడ సోనోవిజన్ ప్రధాన కార్యాలయంలో అలారం మోగింది. వారు తమ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది దుకాణం వద్దకు చేరుకున్నారు. అప్పటికే పని పూర్తి చేసుకున్న దొంగలు తమ కారులో ప్రయాణం అవుతుండగా సిబ్బంది అడ్డగించారు. వారిని తప్పించుకుని దొంగలు వైరా వైపు వేగంగా దూసుకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఘటనా స్థలాన్ని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్?దత్ పరిశీలించారు. జిల్లా సరిహద్దుల్లో తనిఖీలను కట్టదిట్టం చేశారు. అన్ని ఠాణాలను అలర్ట్ చేశారు. దొంగలు పారిపోకుండా జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేశారు. చాలా విలువైన మొబైళ్లను దొంగిలించినట్లు తెలుస్తోంది. దొంగలు అంతర్రాష్ట్ర చోరులుగా పోలీసులు అనుమానిస్తున్నారు.






## ఏడు గంటలకే మద్యం దుకాణాలు బంద్

### మద్యం సిండికేట్‌కు ఎక్సైజ్ శాఖ పోత్సాహమా?

**టీ మీడియా, జూన్11,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండల పరిధిలో నాలుగు మద్యం దుకాణాలు సాయంత్రం ఏడు గంటలకే మూసివేయడం స్థానికంగా చర్చనీయాంశమైంది.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు 10 గంటల నిర్ణీత సమయం వరకు తెరిచి ఉండాల్సి ఉండగా,ముందుగానే 7 గంటలకే దుకాణాలు బంద్ చేయడంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మద్యం దుకాణాలు ముందుగానే మూసివేయడం వెనుక సిండికేట్ వ్యవహారం ఉందా? బెల్ట్ షాపులను ప్రోత్సహించడానికి ఇలా చేస్తున్నారా?ధరలు పెంచి విక్రయించేందుకు దుకాణాలను ముందే బంద్ చేస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ విషయంపై ఎక్సైజ్ శాఖ అధికారులకు చరవాణిలో సమాచారం ఇవ్వగా, "మాకు ఏమీ తెలియదు, బంద్ చేసిన కారణాలు తెలియవు"అని సమాధానం చెప్పినట్లు స్థానికులు తెలిపారు.ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా మద్యం దుకాణాలు ముందుగానే మూసివేయడంపై ఎక్సైజ్ శాఖ వెంటనే స్పందించి విచారణ జరపాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## ఇంటిని కూల్చకుండా జాకిలతో ఎత్తు పెంపు

**టీ మీడియా ,జూన్ 11 ,ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం ఖా నాపురం గ్రామానికి చెందిన రాములు తన ఇల్లు రోడ్డుకు తగ్గులో ఉండడంతో.. చుట్టుపక్కల నుంచి వచ్చే విష పురుగులు. వర్షాకాలంలో ఇంటిలోకి నీరు చేరడంతో ఇబ్బందులతో గురవుతున్నాడు. ఇట్టి విషయంలో ఆలోచించి ఇల్లును కూల్చాలంటే సుమారు 20 నుంచి 30 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆలోచన చేసి ..యూట్యూబ్ .పేపర్ న్యూస్ ద్వారా తెలుసుకొని జాకీలా సహాయంతో ప్రస్తుతం ఉన్న ఇంటిని 4 మీటర్ల ఎత్తు పెంచడానికి అవకాశం ఉందని యూ టి బిల్డర్స్ తెలపడంతో. నిర్మాణ పనులను చేపట్టాడు ఇట్టి నిర్మాణానికి సుమారు 6 నుంచి 7 లక్షల వరకు ఖర్చవుతుందని. అలాగే సమయము. డబ్బు ఆదావుతుందని నిర్మాణానికి పూనుకున్నాడు.

ఈ ఇంటి నిర్మాణ పనులను 15 రోజుల నుంచి సాగుతుందని ఇంకా 15 రోజుల్లో నిర్మాణం మొత్తం పూర్తవుతుందని ఆనందాన్ని వ్యక్తపరిచాడు. పేదింటివారు కూల్చి నిర్మాణం చేపట్టాలంటే చాలా ఖర్చవుతుందని (యూ టి బిల్డర్స్)జాకిల నుండి ఇంటిని పైకెత్తి నిర్మించడం చాలా సులభమని ఇంటి యజమానులు తెలిపారు.




## ఆరోగ్యకేంద్ర భవన నిర్మాణానికి సర్పంచ్ వినతి

**టీ మీడియా,జూన్11,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణిలో హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ) వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. గురువారం ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్ కారేపల్లిలో హెల్త్ సబ్ సెంటర్ ఉన్నా భవనం లేక పోవటంతో వైద్య సేవల కోసం పీహెచ్‌సీపై ఆధారపడవలసి వస్తుందని వినతిలో తెలిపారు.భరత్‌నగర్ కాలనీలో ఉన్న హెల్త్ సెంటర్ భవనం శిధిలావస్ధకు చేరుకుందని,దానిని తొలగించి నూతనంగా భవన నిర్మాణం చేయాల్సి ఉంటుందని ఎమ్మెల్యేకు సర్పంచ్ టోనీ విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణానికి ప్రతిపాధనలు పంపించాలని జిల్లా వైద్యాధికారికి లేఖ రాశారని సర్పంచ్ తెలిపారు.స్పందించిన ఎమ్మెల్యేకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఎండీ.యాకూబ్ అలీ, ఆదెర్ల రాములు ఉన్నారు.

**కమలాపురం నిధులు సింగరేణికి మళ్లించండి - మండల వైద్యాదికారి**

కారేపల్లి మండలంలోని కమలాపురం సబ్ సెంటర్ భవన నిర్మాణం జరిగి దానిలో అన్ని వసతులతో సబ్ సెంటర్ నడుస్తుందని మండల వైద్యాధికారి బీ.సురేష్ తెలిపారు. కమలాపురం సబ్ సెంటర్ భవనానికి మరోసారి నిధులకు పరిపాలన మంజూరు జరిగాయన్నారు. ఆ నిధులను సింగరేణి సబ్ సెంటర్‌కు మార్పు చేస్తూ పరిపాలన ఉత్తర్వులు ఇప్పించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కు మండల వైద్యాధికారి లేఖ రాశారు. దీనిపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను ఎమ్మెల్యే కోరారు.

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని సన్మానించిన సర్పంచ్



**టీ మీడియా, జూన్11,పెబ్బేరు** :వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా పదవి బాధ్యతలు స్వీకరించిన యాపర్ల రాంరెడ్డి నివనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఈర్లదిన్నె గ్రామ సర్పంచ్ కాటేపాగా బాలరాజు గ్రామ నాయకుల ఆధ్వర్యంలో శాలువా పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి పార్టీ ప్రతిష్ట కోసం కృషిచేసి మరల పార్టీని అధికారంలోకి తెచ్చే విదంగా కృషిచేయాలనీ కోరారు ఈ సన్మాన కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ లక్కాకుల సతీష్ జిల్లా యువజన అధ్యక్షులు ఆదిత్య జిల్లా యువజన మాజీ అధ్యక్షులు గంధం రంజిత్ కుమార్ సీనియర్ నాయకులు శరవందా గట్టు యాదవ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకున్న జాగృతి

**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :** 2026 ప్రథమ సంవత్సరం విడుదలైన ఫలితాలలో జాగృతి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్, ఉమ్మడి జిల్లా స్థాయి టాప్ మార్కులతో మరొకసారి ప్రభంజనం సృష్టించారు. మొదటి యంపిసిలో 470 మార్కులకు గాను కే. హేమలత 468, ఎస్ . గాయిత్రి 468, ఎం. హిందు 467, ఎ. సాయి చరణ్ తేజ 467, హెప్సిబా ఎక్లేసియా 466, కే. హిందు 466 ఈ. అనిల్ కుమార్ 466, కే. భవ్యశ్రీ 466, రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. బైపీసీ లో 440 మార్కులకు గాను ఉజ్మా హజ్రా 438, ఎం. అశ్విని 438, పి. దీపిక 455, దినేష్ కుమార్ 438, డి. 2 5 438, ఎం. హరీష్ 437, వా. స్వప్న 437, జి. భరత్ 436, కే.విజయ్ కుమార్ 433 మార్కులను సాధించి మరొకసారి వనపర్తి జిల్లాలో సత్తాను చాటారు అదేవిధంగా మొదటి ఎంఈసిలో జే. శ్రావణ్ కుమార్ 460 సిఈసిలో డి. ప్రణిత 491 వి. శ్రావణి 482 మార్కులతో ఉమ్మడి జిల్లా టాపర్లు గా నిలిచారు అని తెలియజేయుటకు ఎంతో సంతోషిస్తున్నాము.జేఈఈ మెయిన్ 2026 ఫలితాలలో 91.69 పర్సంటైల్ తో వనపర్తి జిల్లాలో నెం. -1 గా నిలిచిన జాగృతి కళాశాల సిహెచ్. అర్జున్ 91.69, గణేష్ 90.12, జయంతి 89.62, శ్రీలేఖ 82.62 పర్సంటైల్ తో ఉమ్మడి జిల్లా టాపర్లు గా నిలిచారు టీజి ఎంసెట్ 2026 ఫలితాలలో మా జాగృతి కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ విభాగంలో సిహెచ్. అర్జున్ 4445 ర్యాంకు, రాహుల్ 4972 ర్యాంకులు సాధించి వనపర్తి జిల్లాలో సరికొత్త రికార్డును సృష్టించి జిల్లా నెం.1 గా నిలిచారు అదే విధంగా మీనా 13363, ర్యాంకు సాధించింది, అదే విధంగా అగ్రికల్చర్ విభాగంలో .శిల్ప 10564, బి. సందీప్ 10818 ఎన్. అర్చన 14698, వంటి అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు సాధించారు, 5 వేల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఇద్దరు, 15 వేల లోపు ర్యాంకులు ఐదుగురు, 30 వేల లోపు ర్యాంకులు 15 మంది విద్యార్థులు, ర్యాంకులు సాధించడం జరిగింది టీజీ ఎంసెట్ లో 123 మంది కోచింగ్ తీసుకోగా 96 మంది విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో అర్హత సాధించి వనపర్తి జిల్లాలో సరికొత్త రికార్డును సృష్టించడం జరిగింది.రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్ , యజమాన్య సభ్యులు భాస్కర్ , శ్యామ్ కుమార్ , సత్యనారాయణ బొకె, శాలువలతో సత్కరించి మెమెంటోలను అంధించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో కార్పొరేట్ స్థాయి మార్కులతో, స్టేట్ ర్యాంకులను, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచలనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి కళాశాల అని తెలియ చేయుటకు ఎంతో సంతోషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టుకు

**ఎన్నికల సంఘాన్ని కలిసిన కాంగ్రెస్ నేతలు**

ఈ వివాదం నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల సంఘం తలుపు తట్టింది. బుధవారం పార్టీకి చెందిన పది మంది సభ్యుల ప్రతినిధి బృందం ఢిల్లీలో ఎన్నికల సంఘం అధికారులను కలిసి ఫిర్యాదు చేసింది. నామినేషన్ తిరస్కరణ నిర్ణయం ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధనలకు విరుద్ధమని కాంగ్రెస్ నేతలు ఎన్నికల సంఘానికి వివరించారు. అభ్యర్థిపై ఉన్న కేసు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, అలాంటి పరిస్థితిలో నామినేషన్‌ను తిరస్కరించడం అన్యాయమని వాదించారు.

**తెలంగాణ కేసుపై బీజేపీ అభ్యంతరం**

మధ్యప్రదేశ్ అసెంబ్లీ వర్గాల సమాచారం ప్రకారం బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవట్ ఈ అంశంపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. తెలంగాణలో నమోదైన ఒక కేసుకు సంబంధించిన వివరాలను మీనాక్షి నటరాజన్ తన అఫిడవిట్‌లో ప్రస్తావించలేదని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదును పరిశీలించిన అనంతరం రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. మధ్యప్రదేశ్‌లోని మూడు రాజ్యసభ స్థానాలకు జూన్ 18న ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 8తో నామినేషన్ల దాఖలు గడువు ముగియగా, పత్రాల పరిశీలన ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో మీనాక్షి నటరాజన్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీసుకునే నిర్ణయం రాజకీయంగా, న్యాయపరంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

# త్వరలోనే అకౌంట్లోకి తల్లికి వందనం..

**మూడు పనులు చేయకపోతే డబ్బులు కట్**

**టీ మీడియా, జూన్11, అమరావతి బ్యూరో**: ఆంధ్రప్రదేశ్‌లో బడి గంటకు వేళైంది. జూన్ 12వ తేదీ నుంచి స్కూల్స్ ప్రారంభం అవుతున్నాయి. సమ్మర్ హాలిడేస్ అనంతరం స్కూల్స్ తిరిగి శుక్రవారం నుంచి ప్రారంభం అవుతున్నాయి. దీంతో 2026-2027 కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానుండగా.. విద్యా క్యాలెండర్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 229 పని దినాలు ఉండగా.. 87 రోజులు సెలవులు ఉన్నాయి. అయితే విద్యా సంవత్సరం శుక్రవారం నుంచి ప్రారంభం కానుండటంతో తల్లికి వందనం నిధుల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు. ఇవి ఎప్పుడు అకౌంట్లో పడతాయా అని నిరీక్షిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఎట్టకేలకు క్లారిటీ ఇచ్చింది. వచ్చే నెలలో నిధులను జమ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

**ఈ మూడు చేయకపోతే డబ్బులు కట్**

అయితే తల్లికి వందనం నిధులు అందుకోవాలంటే తప్పనిసరిగా మూడు పనులు చేయాలని ప్రభుత్వం తెలిపింది. ఒకటి తల్లి బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ అయి ఉండాలి. ఇక ఎన్‌పీసీఐ పూర్తయి ఉండాలి. ఇక మూడో విషయం బ్యాంక్ కేవైసీ వివరాలు అప్డేట్ చేసుకుని ఉండాలి. ఈ మూడింటిలో ఏ ఒక్కటి పెండింగ్‌లో ఉన్నా నిధులు పొందటంలో అవాంతరాలు ఎదురయ్యే అవకాశముంటుంది. దీంతో అన్నీ వివరాలు సరిగ్గా ఉండేలా అప్డేట్ చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. చాలామంది విద్యార్థుల వివరాలు ఎన్‌పీసీఐ లాగిన్‌లో తెరుచుకోవడం లేదు. దీంతో గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులు బ్యాంక్ ఖాతా వివరాలను విద్యార్థుల పేర్లతో నమోదు చేయించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ సమాచారం అందించాలని సూచించింది. బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్‌పీసీఐ యాక్టివేషన్ కాకుంటే ఇండియా పోస్టల్ పేమెంట్స్ బ్యాంక్ అకౌంట్ తెరిపించాలని, దానికి ఎన్‌పీసీఐ లింకింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది.



**త్వరలోనే జాబితా విడుదల**

త్వరలోనే తల్లికి వందనం అర్హుల జాబితాను గ్రామ/వార్డు సచివాలయాల్లో ప్రదర్శించనున్నారు. దీంతో పాటు పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యార్థులకు యూనిఫామ్‌లు, పుస్తకాలు, బ్యాగులు, షఉలు కూటమి సర్కార్ అందించనుంది. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతీ ఏడాది ప్రభుత్వం రూ.15 వేల ఆర్థిక సాయం అందిస్తోంది. వీటిల్లో రూ.13 వేలను విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంక్ అకౌంట్లలో వేస్తుండగా.. రూ.2 వేలను స్కూళ్ల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటుంది. విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే వీటిని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో ఎంతమంది పిల్లలున్నా ఒక్కరికి మాత్రమే ఈ సాయం అందించేవారు. అయితే ఇప్పుడు ప్రతీఒక్కరికీ అందిస్తున్నారు.

# 'లీప్ స్కూల్' - ఫీజులు నిల్ - ఫెసిలిటీస్ ఫుల్

**టీ మీడియా ,జూన్ 11 , గుంటూరు :** ప్రభుత్వ బడులు అనగానే మీ మైండ్‌లోకి ఏ వస్తుంది.? పాత బిల్డింగ్‌లు, విరిగిపోయిన బెంచీలు, కుర్చీలు, అరకొర వసతులు ఇంతేగా. కానీ ఆ అంచనాలను తలకిందులు చేస్తోంది ఓ సర్కార్ బడి. దీని వసతుల ముందు కార్పొరేట్ స్కూల్ కూడా దిగదుడుపే. ఎందుకంటే అంతర్జాతీయ ప్రమాణాలు, సౌకర్యాలతో ఈ స్కూల్‌ను ఓ రేంజ్‌లో తీర్చిదిద్దింది. రాష్ట్ర ప్రభుత్వం ఇంతకీ ఆ పాఠశాల ఎక్కడుంది? అక్కడున్న వసతులేంటి? అక్కడ విద్యావ్యవస్థ ఎలా ఉంది? అని మీకు తెలుసుకోవాలని ఉందా? అయితే ఇంకా లేటేందుకు విద్యా రంగంలో సరికొత్త సంచలనంగా మారిన స్కూల్‌కు వెళ్లి చూసొద్దాం రండి.ఆకట్టుకునే పాఠశాల భవనాలు, ఆహ్లాదకరమైన ప్రాంగణం, అద్భుతమైన ప్రయోగశాలలు, అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాబోధన ఇవన్నీ చూసి ఇదేదో లండల్‌లోని ఇంటర్‌నేషనల్ స్కూల్ అనుకుంటున్నారా? అయితే మీరు పొరబడినట్లే. ఇది గుంటూరు జిల్లా నిడమర్రు జడ్పీ ఉన్నత పాఠశాల. విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆలోచన మేరకు లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఏపీ- లీప్ పేరిట ఏర్పాటైన విద్యాలయమిది.ఏ దేశమేగినా, ఎందుకాలిడినా నేను ఏపీ నుంచి వచ్చాను అని సగర్వంగా మన పిల్లలు చెప్పుకోవాలనే ఉద్దేశంతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో లీప్ పేరిట అంతర్జాతీయ ప్రమాణాలతో ఓ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలో పైలట్ ప్రాజెక్ట్ కింద నిడమర్రులో చేపట్టిన తొలి మోడల్ స్కూల్ పూర్తిస్థాయిలో సిద్ధమైంది.

**వెయ్యి మంది విద్యార్థులు చదువుకునేలా రూపకల్పన**

నిడమర్రులో 5 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఉండేది. దీనిని లీప్ స్కూల్ నమూనాగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. విద్యాశాఖ అధికారులు, నిపుణుల సూచనలతో పాత భవనాలకు ఇనుప స్తంభాలు, భీమ్‌లు ఏర్పాటు చేసి ఆధునికత జోడించారు. ఆకట్టుకునే డిజైన్లు, అదిరిపోయే రంగులతో అందంగా తీర్చిదిద్దారు.ఒకటి నుంచి ఇంటర్ వరకు వెయ్యి మంది విద్యార్థులు చదువుకునేలా సిద్ధం చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ఆర్?వీఆర్? ప్రాజెక్ట్స్ ఇక్కడ సౌకర్యాలు కల్పించింది. దీని కోసం రూ.14 కోట్ల మేర వెచ్చించింది. కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్, గ్రంథాలయం, లాంగ్వేజ్ ల్యాబ్‌ల బాధ్యతల్ని అగస్త్య ఫౌండేషన్ తీసుకుంది.



**క్యూ కడుతున్న తల్లిదండ్రులు**

ప్రస్తుత విద్యాశాఖలోని సవాళ్లు, సమస్యలతో పాటు రాబోయే ఐదేళ్లలో తీసుకురావాల్సిన మార్పులతో ప్రభుత్వం లీప్ డాక్యుమెంట్‌ను రూపొందించింది. డిజిటల్ అక్షరాస్యత, 21వ శతాబ్దానికి అవసరమైన ప్రమాణాలతో నైపుణ్యాలతో విద్యా ప్రణాళికను అమలు చేస్తున్నారు. అందుకే 2024లో స్కూల్‌లో 520 మంది పిల్లలుండగా 2025లో పదిశాతం పైగా విద్యార్థులు పెరిగారు. పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు సత్తా చాటడంతో ఈ ఏడాది తమ పిల్లల్ని చేర్చేందుకు మరికొంత మంది తల్లిదండ్రులు క్యూ కట్టారు. దీంతో పిల్లల సంఖ్య వెయ్యి దాటిపోయింది. అయినా ఇంకా తమ పిల్లల్ని చేర్చుకోవాలంటూ తల్లిదండ్రులు వస్తునే ఉన్నారు.

**ఆహ్లాదకరమైన ఆట స్థలం**

పాఠశాలకు అనుబంధంగా ఉన్న ఆటస్థలాన్ని అద్భుతమైన సౌకర్యాలతో బాస్కెట్ బాల్, వాలీబాల్ కోసం ఇండోర్ స్టేడియం నిర్మించారు. క్రికెట్, ఫుట్‌బాల్ మైదానం ఏర్పాటు చేశారు. దాని చుట్టూ వాకింగ్, రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానికులు కూడా ఈ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసుకునే వెసులుబాటు కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాల కోసం యాంఫీ థియేటర్ నిర్మించారు. ఇక్కడ చదువు, సౌకర్యాలు చాలా బాగున్నాయని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. లీప్ పేరిట ప్రారంభించిన సరికొత్త విద్యా ప్రయోగం ఫలితాలు సానుకూలంగా ఉన్నాయి. దీంతో మరికొన్ని నియోజకవర్గాల్లో ఈ స్కూళ్ల ప్రారంభించేలా విద్యాశాఖ ప్రణాళికలు రూపొందించింది. జిల్లా విద్యాధికారులు, కలెక్టర్లు, ఎమ్మెల్యేలు కలిసి వీటిని ఎంపిక చేస్తారు. దాతలు, కార్పొరేట్ కంపెనీల సాయంతో వీటిలో సౌకర్యాలు కల్పిస్తారు.

# డీజీపీ హెచ్చరించిన గంటల్లోనే ఘోరం..!

**-ఎన్‌హెచ్-44పై లారీ ఢీకొని డ్రైవర్ సజీవ దహనం..!**

**టీ మీడియా ,జూన్ 11 ,హైదరాబాద్ బ్యూరో :** జాతీయ రహదారులపై నిబంధనలకు విరుద్ధంగాఎక్కడపడితేఅక్కడలారీలునిలపడంతో నేప్రమాదాలుజరుగుతున్నాయని ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా డీజీపీ సి.వి.ఆనంద్ తెలిపిన కొన్ని గంటల్లోనే జాతీయ రహదారి 44 పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నాగపూర్ నుండి హైదరాబాద్‌కు ఆలుగడ్డల లోడ్ తో వెళుతున్న లారీ జాతీయ రహదారిపై నిలుపడంతో దానిని గమనించని మరో లారీ వెనుక నుండి ఢీకొట్టడంతో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వెనుక లారీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి క్యాబిన్ లోనే లారీ డ్రైవర్ సజీవ దహనం అయ్యాడు. రోడ్డు పై నిలిపిన లారీలోని డ్రైవర్, క్లీనర్ తృటిలో ప్రాణాలతో బయటపడ్డ. అగ్నికిలలు ఎగిసిపడటంతో రెండు లారీలు దగ్ధమయ్యాయి. ఈ ఘటన మరువక ముందే కొన్ని గంటల వ్యవదిలోనే అదే చోట మరో రోడ్డు ప్రమాదం చోటు చేసుకోవడం స్థానికులను భయభ్రాంతులకు గురి చేసింది.వివరాల్లోకి వెళితే.. నిర్మల్ జిల్లా రూరల్ మండలం మేడిపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి 44 పై రెండు లారీలు ఢీకొని మంటలు చెలరేగడంతో డ్రైవర్ సజీవ దహనం అయ్యాడు. నాగ్‌పూర్ వైపు నుండి ఆలుగడ్డల లోడుతో హైదరాబాద్ వైపు లారీ వెళ్తున్న లారీ ఆకస్మాత్తుగా టైర్ పంచర్ కావడంతో మేడిపల్లి గ్రామం వద్ద హైవేపై పక్కకు నిలిపి ఉంచాడు. అదే సమయంలో జొన్నల లోడుతో ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ వెళుతున్న లారీ రోడ్డు పక్కన నిలిపి ఉంచిన లారీని వెనుక నుంచి వేగంగా ఢీ కొట్టింది. దీంతో ఒక్కసారిగా వెనుక లారీలో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఆదిలాబాద్ జిల్లా సోనాల మండలానికి చెందిన లారీ డ్రైవర్ జవారి సింగ్ లారీ క్యాబిన్ లో చిక్కుకొని సజీవ దహనం అయ్యారు. మంటలు ముందు లారీకి సైతం వ్యాపించడంతో ఆలుగడ్డ లోడ్ లారీ క్యాబిన్ లో ఉన్న డ్రైవర్, క్లీనర్ ఒక్కసారిగా కిందికి దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకోగా.. స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.రంగంలోకి దిగిన పోలీసులు.. ట్రాఫిక్ ను మళ్లించి.. సహాయక చర్యలు చేపట్టారు. ఇదే సమయంలో అతి వేగంగా వచ్చిన ఓ కారు ఎదురుగా వస్తున్న లారీని అదే ప్రాంతంలో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ కు స్వల్ప గాయాలవగా.. రహదారిపై పక్కనే ఉన్న స్థానికులు ప్రాణభయంతో ఒక్కసారిగా పరుగులు తీశారు. ఆదిలాబాద్ వైపు నుంచి హైదరాబాద్‌కు



వెళ్తున్న ఇన్నోవా కారు, ఎదురుగా ఆదిలాబాద్ వైపు వెళ్తున్న లారీని వేగంగా ఎదురెదురుగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గంటల వ్యవధిలో ఒకే చోట రెండు వేరు వేరు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు. ఈ రెండు ప్రమాదాలకు అతివేగం నిర్లక్ష్యమే కారణమని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.బుధవారం (జూన్ 11) ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలో పర్యటించిన డీజీపీ సి.వి.ఆనంద్ జాతీయ రహదారులపై ప్రమాదాలకు ప్రదాన కారణం నిర్లక్ష్యం, జాతీయ రహదారి పై లారీలను ఎక్కడపడితే అక్కడ ఆపడమే ప్రదాన కారణం అని సూచించారు. ఆయన చెప్పి 24 గంటలు కూడా కాకముందే ఈ ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం.



## నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం

**రైతులు లైసెన్స్ పొందిన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి : ఏడీఏ కరుణశ్రీ**

**టీ మీడియా,జూన్11,సింగరేణి(కారేపల్లి):** నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వైరా వ్యవసాయ డివిజన్ సహాయ సంచాలకురాలు (ఏడీఏ) తుమ్మలపల్లి కరుణశ్రీ హెచ్చరించారు.శనివారం సింగరేణి మండల పరిధిలోని పలు విత్తనాల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించే డీలర్లు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు.అనంతరం సీతారాంపురం, అప్పాయిగూడెం గ్రామాల్లో రైతులతో సమావేశమై వ్యవసాయ సూచనలు చేశారు.ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో అధిక నీటి అవసరం ఉన్న వరి, మిరప వంటి పంటలకు బదులుగా నూనెగింజలు,పప్పుధాన్యాలు,తృణధాన్యాలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు విత్తుకోవాలని,లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు.గ్రామాల్లో తిరుగుతూ ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే దిశగా యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా,డీఏపీకి ప్రత్యామ్నాయంగా నానో డీఏపీ వినియోగించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు)బి.నరేష్,ఎస్‌కే.మున్నీరైతులు పాల్గొన్నారు.




## ఒమన్ తీరం వద్ద అమెరికా దాడి..

### -ముగ్గురు భారత నావికులు మృతి

**టీ మీడియా ,జూన్ 11 , ఢిల్లీ బ్యూరో :** అమెరికా వైమానిక దాడిలో భారత్‌కు చెందిన ముగ్గురు నావికులు మృతిచెందారు. వాస్తవానికి గత వారం జరిగిన ఆ ఘటనలో ఆ నావికులు మిస్సైనట్లు భావించారు. కానీ ఒమన్ తీరంలో వాణిజ్య నౌకపై జరిగిన దాడిలో ఆ ముగ్గురు నౌకాదళ సిబ్బంది మృతిచెందినట్లు షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ తెలిపారు. ఎంటీ సిట్టిబెల్లో అనే నౌకలో మొత్తం 28 మంది సిబ్బంది ఉన్నారు. దీంట్లో 24 మంది భారతీయులే. విదేశీయుల్లో ఇద్దరు పాకిస్తానీలు, ఒకరు ఉక్రెయిన్ , రష్యా వ్యక్తి ఉన్నారు.గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఆ నౌకపై అమెరికా దాడి చేసింది. మృతిచెందిన వారిని డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ , ఇంజిన్ ఫిట్టర్ శివానంద చౌరాసియా, చీఫ్ ఇంజినీర్ పట్నాలా సురేశ్‌గా గుర్తించారు. ఒమన్ తీరంలో వెళ్తున్న నౌకపై ప్రిసిషన్ మునిషన్ బాంబులతో సెంట్రల్ కమాండ్ దళాలు అటాక్ చేశాయి. ఇరాన్ సంక్షోభ వేళ ఆ నౌక ఆదేశాలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఉన్నాయి.అయితే ఐక్యరాజ్యసమితి వేదికగా ఆ దాడిని ఇండియా ఖండించింది. 24 మంది భారతీయులున్న నౌకపై అమెరికా నేవీ దాడి చేసిందన్నారు. హోర్ముజ్‌ను క్రాస్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగిందన్నారు. ఇరాన్ నుంచి ఇంధనం తీసుకెళ్తున్న వాణిజ్య నౌకపై తమ యుద్ధవిమానాలు దాడి చేసినట్లు సెంట్రల్ కమాండ్ చెప్పింది. ఆ ప్రమాదం ముగ్గురు నావికులు మృతిచెందడం దురదృష్టకరమని మంత్రి సోనోవాల్ తెలిపారు. తొలుత మిస్సైనట్లు భావించిన వారి దేహాలను గుర్తించినట్లు వెల్లడించారు. నౌకాదళ సిబ్బందికి ఇది తీరని లోటు అన్నారు. వారి కుటుంబసభ్యులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



## రైస్ మిల్ వ్యాపారిపై కత్తులు, ఇనుపరాడ్లతో దాడి

**టీ మీడియా,జూన్ 11, అమరచింత:**వనపర్తి జిల్లా అమరచింత పట్టణంలో బుధవారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానిక రైస్ మిల్ వ్యాపారి రామ్‌మోహన్ శెట్టిపై మాజీ పీడీ యాక్ట్ నిందితుడు డీసీ రాజశేఖర్, అతని కుటుంబ సభ్యులు, అనుచరులు కలిసి మూకుమ్మడిగా దాడి చేశారని బాధితుడు రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. తన పెట్రోల్ బంక్ కార్యకలాపాలు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో కత్తులు, ఇనుపరాడ్లతో తనపై దాడి చేశారని రామ్‌మోహన్ శెట్టి అమరచింత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.ఈ ఘటనలో తన వద్ద ఉన్న రూ.2.50 లక్షల నగదు, రెండు తులాల బంగారు గొలుసును అపహరించారని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు.
రేషన్ బియ్యం కొనుగోలు వ్యవహారంలో తలెత్తిన విభేదాల కారణంగానే తనపై కక్ష పెంచుకుని ఈ దాడికి పాల్పడ్డారని రామ్‌మోహన్ శెట్టి ఆరోపించారు. అంతేకాకుండా, డీసీ రాజశేఖర్ నుంచి తనకు ప్రాణహాని ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇలాంటి ఘటనల ద్వారా స్థానిక వ్యాపార వర్గాలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం జరుగుతోందని వ్యాపార వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తమకు రక్షణ కల్పించాలని బాధితుడు ప్రభుత్వం, జిల్లా అధికారులు, పోలీసు ఉన్నతాధికారులను కోరారు.



## అభివృద్ధి పనులపై కౌన్సిల్ సమావేశం

**టీ మీడియా ,జూన్ 11, ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి జి. నాగమణి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ ఎం. శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఎ. నరేష్ కుమార్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు ,మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, పన్నుల వసూళ్లు, ఉద్యానవనాల అభివృద్ధి, మున్సిపల్ ఆదాయ వృద్ధి తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. వార్డులలో నెలకొన్న సమస్యలను గుర్తించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మున్సిపల్ కమిషనర్ ఎ. నరేష్ కుమార్ సమావేశంలో వివిధ శాఖల పనితీరును వివరించి, కౌన్సిల్ ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వ నిబంధనల మేరకు అమలు చేస్తామని తెలిపారు.సమావేశంలో కౌన్సిలర్లు తమ తమ వార్డుల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం చర్చించిన అజెండా అంశాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పట్టణ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు అందరూ కలిసి కృషి చేయాలని నిర్ణయిచారు.



## సగం నిర్మించి వదిలేసిన మరుగుదొడ్లు

### బీజేపీ నాయకులు కిషన్ నాయక్

**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంల కు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.మరుగుదొడ్ల నిర్మాణ పనులు సగంలోనే నిలిపివేసి వదిలేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం. నిర్మాణాన్ని పూర్తి చేయకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నిధులు ఖర్చు చేసినా ప్రజలకు ఉపయోగపడే స్థితికి తీసుకురాకపోవడం బాధాకరం.అంతే కాకుండా కార్యాలయ ప్రాంగణంలో కూర్చోవడానికి కుర్చీలు లేవు, ఎండా వానల నుంచి రక్షణ పొందేందుకు షెల్టర్ లేదు, తాగునీటి సదుపాయం కూడా సరిగా లేదు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు వర్షంలో తడుస్తూ, ఎండలో నిలబడుతూ తమ పనులు చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది.ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం. ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తామని కిషన్ నాయక్ బీజేపీ సీనియర్ నాయకులు హెచ్చరించారు.

### విద్యుత్ వినియోగంలో

# తెలంగాణ సరికొత్త రికార్డ్..

**టీ మీడియా ,జూన్ 11 ,హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ రాష్ట్రం పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా దూసుకుపోతోందనడానికి నిదర్శనంగా మరో అరుదైన రికార్డు నమోదైంది. దేశంలోనే విద్యుత్ వినియోగ వృద్ధి రేటులో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది ఏప్రిల్ నెల గణాంకాల ప్రకారం.. గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో కరెంట్ వినియోగం ఏకంగా 20.5 శాతం వృద్ధిని నమోదు చేసి దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచింది. ఈ జాబితాలో బిహార్ రెండో స్థానంలో నిలవగా, కర్ణాటక మూడో స్థానాన్ని, పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాయి.

**రికార్డు స్థాయికి చేరిన డిమాండ్**

రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత పెరగడం, ఐటీ రంగా విస్తరణ, పారిశ్రామికాభివృద్ధి కారణంగా కరెంట్ డిమాండ్ మునుపెన్నడూ లేని విధంగా పెరిగింది. ఏప్రిల్ నెలలో మొత్తం విద్యుత్ వినియోగం ఏకంగా 8,953 మిలియన్ యూనిట్లకు చేరినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గృహ, పారిశ్రామిక అవసరాలతో పాటు వ్యవసాయ రంగానికి డిమాండ్ భారీగా పెరగడమే ఇందుకు ప్రధాన కారణం.

**1.40 కోట్లు దాటిన గృహ కనెక్షన్లు**

రాష్ట్రంలో మౌలిక వసతులు, గృహ నిర్మాణ రంగం వేగంగా విస్తరిస్తుండటంతో గృహ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య సరికొత్త మైలురాయిని దాటింది. ప్రస్తుతం తెలంగాణలో మొత్తం గృహ విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 1.40 కోట్లు దాటింది. గత ఒక్క ఏడాదిలోనే రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా 3.11 లక్షల గృహ కనెక్షన్లు పెరగడం గమనార్హం.

**అన్నదాతకు అండగా..**

తెలంగాణలో వ్యవసాయ రంగానికి కరెంట్ సరఫరా అత్యంత కీలకంగా మారింది. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం పెరగడంతో బావుల కింద, బోర్ల కింద నడిచే మోటార్ల సంఖ్య విపరీతంగా పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవసాయ బోర్లకు ఉన్న మొత్తం విద్యుత్ కనెక్షన్ల సంఖ్య 30.36 లక్షలకు చేరింది. గత ఏడాది కాలంలోనే అదనంగా 1.08 లక్షల కొత్త వ్యవసాయ కనెక్షన్లను ప్రభుత్వం మంజూరు చేసింది. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుత్‌లో సింహభాగం, అంటే దాదాపు 40 శాతం విద్యుత్‌ను కేవలం వ్యవసాయ రంగానికే ఉచితంగా పంపిణీ చేస్తుండటం విశేషం. దేశంలోనే అత్యధిక వ్యవసాయ బోర్ల కనెక్షన్లు కలిగిన రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది.

**క్యూలో మరో లక్ష మంది రైతులు..**

రాష్ట్రంలో వ్యవసాయానికి డిమాండ్ ఏ రేంజ్‌లో ఉందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ. ఇప్పటికే 30 లక్షలకు పైగా కనెక్షన్లు ఉండగా, కొత్తగా కరెంట్ కనెక్షన్ల కోసం మరో లక్ష మంది రైతుల నుంచి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. సాగునీటి లభ్యత పెరగడం, కొత్త భూములు సాగులోకి రావడంతో ఈ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.



## మామిడి పండ్ల దిగుమతిపై ఎలాంటి నిషేధం లేదు..

### -స్పష్టం చేసిన నేపాల్

**టీ మీడియా ,జూన్ 11 , ఢిల్లీ బ్యూరో :** భారతదేశం నుండి దిగుమతి చేసుకునే మామిడి పండ్లపై ఎలాంటి నిషేధం లేదని నేపాల్ ప్రభుత్వం స్పష్టం చేసింది. అధిక స్థాయిలో రసాయన పురుగు మందులు ఉన్నాయనే ఆరోపణలపై భారత మామిడిని నేపాల్ నిషేధం విధించామన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని నేపాల్ వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తోసిపుచ్చింది. అవి పూర్తిగా నిరాధారమైనవని, వాస్తవాలను తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని ఓ అధికారిక ప్రకటనలో తెలిపింది. నిర్ణీత ఫైటోశానిటరీ మోతాదుకు లోబడి భారత మామిడి దిగుమతులకు అనుమతిస్తామని నేపాల్ ప్రభుత్వం పేర్కొంది.ఈ మేరకు ఆ దేశ 'ప్లాంట్ క్వారంటైన్, పెస్టిసైడ్ మేనేజ్‌మెంట్ సెంటర్ (నేపాల్ నేషనల్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్)' స్పష్టతనిచ్చింది. నిర్దేశిత వృక్ష ఆరోగ్య సంరక్షణ (ఫైటోశానిటరీ) నిబంధనలకు లోబడి ఈ దిగుమతులను అనుమతిస్తున్నారు. ఈ నిబంధనలను పాటిస్తూ భారత ప్రభుత్వం జారీ చేసిన చెల్లుబాటు అయ్యే వృక్ష ఆరోగ్య సంరక్షణ ధ్రువీకరణ పత్రాలను సమర్పించిన తర్వాతే దిగుమతికి అనుమతులు, క్లియరెన్స్ ఆర్డర్లు జారీ అవుతున్నాయి.నేపాల్‌కు మామిడి ఎగుమతుల్లో ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగిస్తామని ఆదేశ వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరోసారి నొక్కి చెప్పింది. అలాగే నేపాల్ విధించిన కొత్త నియమాలకు అనుగుణంగా (హాట్ వాటర్ ట్రీట్‌మెంట్, ఫైటోశానిటరీ సర్టిఫికెట్లు) ఎగుమతులు జరుగుతున్నట్లు భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కాగా, నేపాల్ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన డేటా ప్రకారం..జనవరి 2026 నుండి భారతదేశం 2,005 మెట్రిక్ టన్నుల మామిడి పండ్లను నేపాల్‌కు ఎగుమతి చేసింది. భారతదేశం ఏటా 24 మిలియన్ మెట్రిక్ టన్నుల మామిడి పండ్లను ఉత్పత్తి చేస్తుంది. అందులో సుమారు 32 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఎగుమ తి చేస్తుండగా.. మిగిలినవి దేశీయంగా వినియోగ మవుతున్నాయి. తాజాగా నేపాల్ ప్రకటనతో భారతీయ ఎగుమతి, దిగుమతి దారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## బిజెపి అధికార ప్రతినిధి నియామకం

**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :** బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా నక్క మహేష్ నియమించి నియామక పత్రం అంద జేయడం జరిగింది.వ.ఈ సందర్భంగా నక్క మహేష్ మాట్లాడుతూ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ప్రతినిధిగా నియమించిన జిల్లా అధ్యక్షులు డి నారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా కోర్ కమిటీ సభ్యులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని నాపై నమ్మకం ఉంచి నాకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ విస్తరణకు కృషి చేస్తానని కేంద్ర ప్రభుత్వ పథకాలు వనపర్తి జిల్లాలో పేర్లు మార్చి మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వ తప్పుడు ప్రచారంపై వాస్తవాలను జిల్లా ప్రజల దృష్టికి తీసుకు రావడానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా' విజేతలకు సన్మానం



**టీ మీడియా జూన్ 11 కురవి:** పట్టుదలతో కృషి చేసి క్రీడల్లో ఉన్నత స్థాయికి చేరితే భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవచ్చని కురవి ఎస్ఐ సతీష్ అన్నారు. గురువారం కురవి మండల కేంద్రంలో భాస్కర సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన క్రీడాకారుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. భాస్కర సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సీహెచ్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి క్రీడోత్సవాల్లో విజయం సాధించినక్రీడాకారులనుఘనంగా సత్కరించారు. రాయ్‌పూర్‌లో జరిగిన 'ఖేలో ఇండియా' జాతీయ స్థాయి క్రీడోత్సవాల్లో 800 మీటర్ల పరుగుపందెంలో విజేతగా నిలిచిన ఇస్లావత్ తండాకు చెందిన బి. నందిని, ఈత పోటీల్లో విజయం సాధించిన రేకుల తండాకు చెందిన బానోత్ కావేరిని ఎస్ఐ సతీష్, సీహెచ్. శ్రీనివాస్ సన్మానించారు.సేవాసమితి సలహాదారులు కొణతం విజయ్, ఇమామ్, విద్యార్థినుల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కుమార్తెను చంపేసి

శ్రీకాకుళం జిల్లా పోలీసులను అప్రమత్తం చేశారు. వారు సొర్లిగాం వెళ్లి విచారించారు. హరిణి అప్పటికి 6 రోజుల ముందే మరణించినట్లు తేలింది.పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేయగా, హరిణిని ఆమె తల్లి, భర్త, తాతయ్యే హత్య చేశారని తేలింది. మే 31 ఉదయం ఆమె సొర్లిగాం గ్రామానికి చేరుకుంది. అదే రోజు రాత్రి హరిణిని చంపేసి అర్ధరాత్రి అంత్యక్రియలు చేశారు. దీంతో బుధవారం నాడు మృతురాలి తల్లి విజయ కుమారి, తాత బలుసాకు, భర్త దంతేశ్వరరావును అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ డి.లక్ష్మణరావు తెలిపారు . హత్యకు వినియోగించిన ఇనుప రాడ్డుతో పాటు 4 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

### మరో నౌకపై దాడి

కార్యాలయం స్పందించింది. పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని, స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పూర్తి వివరాలు సేకరిస్తున్నామని వెల్లడించింది. నౌకలో ఉన్న భారతీయుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపింది.కాగా, ఈ ఘటనకు ఒక రోజు ముందు గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోని సెట్టెబెల్లో అనే ట్యాంకర్‌పై జరిగిన అమెరికా సైనిక దాడిలో ముగ్గురు భారతీయ నావికులు మరణించిన విషయం తెలిసిందే. ఆ ఘటనపై భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో పాటు దౌత్యపరంగా స్పందించింది.వరుసగా భారతీయులు ఉన్న వాణిజ్య నౌకలు లక్ష్యంగా మారుతుండటంతో సముద్ర మార్గ భద్రతపై కొత్త ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## న్యూస్‌క్లిక్‌పై ఈడీ కేసును కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

**టీ మీడియా ,జూన్ 11, న్యూఢిల్లీ:** డిజిటల్ న్యూస్ మీడియా న్యూస్‌క్లిక్‌తో పాటు ఆ ప్లాట్‌ఫామ్ వ్యవస్థాపకుడు ప్రభిర్ పుర్కయస్తపై నమోదు అయిన మనీల్యాండరింగ్ కేసును ఢిల్లీ హైకోర్టు కొట్టిపారేసింది. అక్రమ రీతిలో న్యూస్‌క్లిక్‌లో పెట్టుబడులు పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. షేర్ విలువలను అధికంగా చూపించి, అమెరికాకు చెందిన ఓ సంస్థ నుంచి అధిక మొత్తంలో నిధులను సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆ కేసులో ఈడీ విచారణ చేపట్టింది. ఇక మే 29వ తేదీన ఢిల్లీ హైకోర్టు ఆ కేసులో తీర్పును ఇచ్చింది. ఆర్థిక నేరాల విభాగం కింద నమోదు అయిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ ఆ సంస్థపై నమోదు అయిన అన్ని ఫిర్యాదులను అంగీకరించినా, కేసులో కీలకమైన అంశాలను తేల్చలేకపోయినట్లు హైకోర్టు చెప్పింది. ఐపీసీ చట్టాల ప్రకారం ఎటువంటి ఉల్లంఘన జరగలేదని కోర్టు పేర్కొన్నది. 406, 420 కింద ఉల్లంఘనలు జరగలేదని కోర్టు వెల్లడించింది. ఈ కేసులో సుమారు ఏడాదిన్నర పాటు ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఉద్యోగులకు సమన్లు జారీ చేసింది. కానీ ఎటువంటి ఆధారాలను ఈడీ సమకూర్చులేకపోయినట్లు తెలుస్తోంది. ఎఫ్‌డీఐ నియమావళిని ఉల్లంఘిస్తూ పీపీకే న్యూస్‌క్లిక్ స్టూడియో విదేశీ నిధులను మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఐ అండ్ బీ శాఖ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా 2020 ఆగస్టులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.న్యూజ్‌క్లిక్ సంస్థకు 10 కోట్ల వరకు ఎఫ్‌డీఐ అందినట్లు తెలుస్తోంది. అమెరికాకు చెందిన వరల్డ్‌వైడ్ మీడియా హోల్డింగ్ ఎల్ఎల్‌సీ సంస్థ ఆ డబ్బును ట్రాన్స్‌ఫర్ చేసింది. దీంతో ఈడీ మనీల్యాండరింగ్ కేసును నమోదు చేశారు. కానీ ఒప్పందం ప్రకారమే వరల్డ్‌వైడ్ మీడియా హోల్డింగ్స్ సంస్థ .. న్యూస్‌క్లిక్‌కు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసినట్లు తేలింది. దీంతో ఇన్వెస్ట్‌మెంట్ అగ్రిమెంట్‌లో ఎటువంటి ఉల్లంఘనలు జరగలేదని కోర్టు స్పష్టం చేసింది.




## ప్రభుత్వ భూమిపై మున్సిపల్ చైర్మన్ భర్త కన్ను

### తన పొలంలో రోడ్డు వేశారనే సాకు

**టీ మీడియా, జూన్ 12, వనపర్తి బ్యూరో :** లోపాయి కారి ఒప్పందాలతో ప్రభుత్వ భూములు కట్టబెడతామంటే వనపర్తి ప్రజలు ఒప్పుకోరు, అది కూడా చైర్మన్ భర్తకు అంటే అస్సలు ఒప్పుకోము,పక్కా వ్యాపార పంథాలో వెళ్తున్న ప్రజాప్రతినిధులు, ఎక్కడ లాభం ఉంటే అక్కడ వాలుతున్న ప్రజాప్రతినిధులు, అధికారం ఉంటే ప్రజలకు సేవ చేయాలి కానీ ఆక్రమణలు చేయకూడదు అని అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా నాయకులు అరోపించారు. గురువారం అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో మాట్లాడుతూ చిట్యాల డబల్ బెడ్ రూమ్ పక్కన రోడ్డు వేసినప్పుడు చట్ట ప్రకారం అక్కడున్న భూములకు దారి వెళ్లాలని నిర్ణయం ప్రకారం ఒక వ్యాపారి రోడ్డు వేయడానికి ఒప్పుకుని. త్యాగం చేశానని గొప్పలు చెప్పుకొని చిట్యాల డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉంటున్న ప్రజలచే సన్మానం చేయించుకున్నాడు. ఇప్పుడు తన భార్య చైర్మన్ అయిన తర్వాత అధికారం వచ్చిందని ప్రభుత్వ భూమిపై కన్నేసిన ఆ వ్యాపారి. తన పొలంలో రోడ్డు వేశారనే సాకు చూపుతూ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ఉన్న భూమిని కావాలని దరఖాస్తు చేసుకున్నాడు. అతనికి కట్టబెట్టలని ప్రయత్నిస్తే డబ్బులు చేతులు మారాయని అర్థం. దీనిలో ఎవరెవరికి ఎంత బాగశీ ఉందో ప్రజలకు చెప్పాలి. దీనిపై ప్రజల ఆగ్రహం చవిచూడక తప్పదు. ఇప్పుడు ప్రాసెస్ లో ఉన్న ఈ వ్యవహారాన్ని వ్యతిరేకిస్తూ... ఎంత దూరమైనా మేము తీసుకెళ్తామని.చట్టరీత్యా ఇది నేరమని ప్రజలకు ఏ సంకేతం ఇస్తారని అఖిలపక్ష ఐక్యవేదిక ప్రశ్నిస్తుంది. వెంటనే ఈ నిర్ణయాన్ని మార్చుకొని ప్రజలకు సేవ చేయాలని లేనిచో అఖిలపక్ష ఐక్యవేదిక పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్తగొల్ల శంకర్, రవి, రాంబాబు, శివకుమార్, రాములు, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.





## అనుమానాస్పదస్థితిలో అక్కాచెల్లెలు మృతి

### -స్పందించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్

**టి మీడియా, జూన్ 11, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్?లోని నారాయణగూడ పీఎస్ పరిధిలో మామిడి పండ్లు తిని ఇద్దరు అక్కాచెల్లెళ్లు మృతి చెందిన ఘటనపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పందించారు. బాలికల అంతర్గత అవయవాల (విసేరా) నమూనాలను భద్రపరచాలని, వైద్య నిపుణుల అభిప్రాయాలు సేకరించాలని అధికారులను ఆదేశించారు. కేసును లోతుగా దర్యాప్తు చేసి మరణానికి గల ఖచ్చితమైన కారణాలను కనుకొంటామని సీపీ స్పష్టం చేశారు.

**అసలేం జరిగిదంటే?**

2 రోజుల వ్యవధిలో ఇద్దరు అక్కాచెల్లెళ్లు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటన వారి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. మామిడి పండ్లు తిన్న నేపథ్యంలో కుటుంబం మొత్తం అస్వస్థతకు గురికావటం, వరుస మరణాలు అనుమానాలకు దారి తీస్తున్నాయి. ఇద్దరు అక్కాచెల్లెళ్ల ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

**ఇద్దరు మృతి మరొకరు ఆసుపత్రిలో**

హైదరాబాద్?లోని నారాయణగూడ ఎస్సై సాయి సందీప్ తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన ఇందుమతి ఐదుగురు కుమార్తెలతో కలిసి నారాయణగూడ విఠల్‌వాడిలో జీవనం సాగిస్తున్నారు. ఆమె భర్త బీదర్‌లో నివాసముంటారు. నాలుగు రోజుల క్రితం బంధువు రేణుక ఇందుమతి ఇంటికి వస్తూ మామిడి పండ్లు తీసుకొచ్చారు. కుటుంబ సభ్యులందరూ మామిడి పండ్లు తిన్నారు. మరుసటి రోజు తల్లీకుమార్తెలకు విపరీతమైన వాంతులు అయ్యాయి.

**ఆసుపత్రిలో ఇద్దరు మృతి**

వారిని కాచిగూడలోని ఓ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒకరైన 17 సంవత్సరాల భువనేశ్వరి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. పండ్లు తిన్నాకే తాము అనారోగ్యానికి గురైనట్లు బాధిత కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. భువనేశ్వరి మృతి చెందిన దుఃఖం నుంచి తేరుకోక ముందే మంగళవారం పది సంవత్సరాల వయసు ఉన్న మరో కుమార్తె సంధ్యారాణి మృతి చెందింది. మరో అమ్మాయి ఇంకా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ కేసును పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

## ఒక్క వర్షానికే బయటపడిన

ఏర్పాటు చేయకపోవడమే ముంపునకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. హైటెక్స్ వద్దనున్న జూబ్లీ గార్డెన్ రోడ్? నం.8లో భారీ వర్షం కురిస్తే గతంలో 20 నిమిషాల పాటు వరద నిలిచేది. జూన్ 9న నాలుగు గంటల పాటు కాలనీ వరదలో చిక్కుకుంది. వాసవి టవర్స్, మీనాక్షి టవర్స్, ఇతరత్రా భారీ బహుళ అంతస్తుల ప్రాజెక్టులన్నీ పూర్తవడంతో వరద నీటి ప్రవాహ మార్గాలన్నీ కూడా మూసుకుపోయాయి. వరద నాలాల నిర్మాణంపై ఆలోచించకుండా అధికారులు అనుమతులివ్వడం, ఇంజినీర్లు రోడ్లు వేయడంతో తలెత్తిన సమస్య ఇది.

**రాగల మూడు రోజులు మోస్తరు వర్షాలు**

రాబోవు నాలుగు రోజుల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు విస్తరించే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ పేర్కొంది. బంగాళాఖాతం మధ్య ప్రాంతం నుంచి తెలంగాణ మీదుగా కర్ణాటక వరకూ ఉపరితల ద్రోణి కొనసాగుతోందని వివరించింది. ఉత్తర్‌ప్రదేశ్ నుంచి విదర్భ వరకూ 900 మీటర్ల ఎత్తున మరో ఉపరితల ద్రోణి ఏర్పడిందని ఐఎండీ తెలిపింది. వీటి ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ్టి నుంచి మూడ్రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లుగా వెల్లడించింది. బుధవారం ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకూ పలు జిల్లాల్లో ఓ మాదిరి జల్లులు కురిశాయి. మంగళవారం ఉదయం 8 నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ భాగ్యనగరంలోని హిమాయత్‌నగర్‌లో 7 సెంటీమీటర్లు, గచ్చిబౌలిలో 5, గోల్కొండలో 3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## తిరుమలలో నిత్యం

రోజుకు 4,375 కొబ్బరికాయలు, 430 కిలోల చక్కెర, 309 కిలోల ఎండు మిర్చి, 209 కిలోల ధనియాలు తదితర నాణ్యమైన ముడి పదార్థాలను వాడుతున్నారు.

**జనవరి నెలలో కోటి సర్వింగ్స్**

2026 జనవరి 1 నుంచి మే 31 వరకు తిరుమలలోని వివిధ అన్నప్రసాద కేంద్రాల ద్వారా మొత్తం 4.40 కోట్ల సర్వింగ్స్ భక్తులకు అందినట్లు గణాంకాలతో స్పష్టమవుతోంది. ఇందులో జనవరిలో కోటి, ఫిబ్రవరిలో 71.39 లక్షలు, మార్చిలో 84.85 లక్షలు, ఏప్రిల్‌లో 85 లక్షలు, అలాగే మే నెలలో 92 లక్షలకు పైగా భక్తులకు అన్నప్రసాదం, టిఫిన్, పానీయాలను అందించారు.

**ఆధునికీకరణతో విస్తరిస్తున్న సేవలు**

అన్నప్రసాదం నాణ్యతను మరింత పెంచేందుకు టీటీడీ పలు ఆధునిక చర్యలు చేపట్టింది. చట్నీలు, కూరల తయారీలో తాజా కొబ్బరికాయల వినియోగాన్ని కూడా ప్రవేశపెట్టింది. 2024లో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్‌ను ప్రారంభించారు. దీంతో అదనంగా 28 ప్రాంతాలకు ఆహార పంపిణీ సేవలను విస్తరించారు. నూతనంగా ప్రారంభించిన (వెంకటాద్రి నిలయం)లో సుమారు 1,500 మంది ఒకేసారి భోజనం చేసే విధంగా కొత్త డైనింగ్ హాల్‌ను టీటీడీ అందుబాటులోకి తీసుకొచ్చింది. రోజుకు 2 లక్షల మంది భక్తులకు ఆహారం తయారు చేయగల కెపాసిటీతో కొత్త శాటిలైట్ ఆటోమేటెడ్ కిచెన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. ఎంటీవీఏసీ కిచెన్‌లో మోడ్రన్ వంట పరికరాల ఏర్పాటు, క్యూఆర్ కోడ్ ఆధారిత విరాళాల సేకరణ కియోస్క్‌ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను కూడా టీటీడీ యంత్రాంగం చేపట్టారు.

**రూ.2,500 కోట్లకు పైగా ఫిక్స్‌డ్ డిపాజిట్లు**

భక్తుల విరాళాలతో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ వద్ద ఫిక్స్‌డ్ డిపాజిట్ల రూపంలో ప్రస్తుతం రూ.2,500 కోట్ల నగదు ఉంది. ఈ నిధుల ఆదాయంతో లక్షలాది మంది భక్తులకు నిత్యం ఉచితంగా నాణ్యమైన భోజనం అందిస్తూ టీటీడీ అన్నదానం మహాదానం అనే భారతీయ సనాతన సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. శ్రీవారి సన్నిధిలో ఆకలితో వచ్చే ప్రతి భక్తునికి తృప్తికరమైన భోజనం అందించడం ద్వారా టీటీడీ అన్నప్రసాద సేవలు ప్రపంచవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయి.